26.6.66
102107

గోలకొండ పత్రిక

సంపాదకులు ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ

Regd. No. H. 92

సంపుటి 19 సంచిక: 155 ** హైదరాబాదు శనివారం 25-6-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా ప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

ఎమ్. ఏ. ప్రథమ శ్రేణిలో పాసయిన ఆంధ్ర విద్యార్థి

తిరువనంతపురం, జూన్ 24

కేరళ విశ్వవిద్యాలయ ఎం. ఎ. (పాలిటిక్స్) పరీక్షలో ఆంధ్ర విద్యార్థి ప్రథములుగా ఉత్తీర్ణులయినారు. ఈతని పేరు వి. ఓ. వర్గీస్ (28) పుట్టంధుడు. ప్రయివేటు పోట్సు సహాయంతో ఈతను పరీక్షకు తయారయినాడు. కేంద్ర ప్రభుత్వ స్కాలరు షిప్‌తో ఈతను ఎం. ఎ. చదివాడు.

ధరల పెరుగుదల నిరోధానికి స్వదేశీ ఉద్యమం



ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి 23 వ తేది సాయంత్రము లాల్ బహద్దుర్ స్టేడియంలో పెద్దఎత్తున జరగ సభలో ప్రసంగించారు.

ప్రజలు చేపట్టాలని భారతప్రధాని శ్రీమతి ఇందిర పిలుపు

వరంగల్‌లో వేలాది ప్రజలచే ఘనస్వాగతం

వరంగల్, జూన్ 24

దారిద్ర్యాన్ని అధికధరలను ఎదుర్కొనడానికి స్వదేశీ ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ పిలుపు ఇచ్చారు.

ఆజంజాహి మిల్లు మైదానములో 50 వేలకు పైబడిన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాని స్వదేశీ ఉద్యమముద్వారానే మనము జాతీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించామని ఆర్థిక స్వాతంత్ర్యాన్ని గూడా ఈసాధనము ద్వారా కి సాధించాలని అన్నారు.

దేశము స్వాతంత్ర్యము పొందిన పృటినుండి ప్లానుప్రకారము క్రమాభివృద్ధిని సాధించడానికి మనము కృషి చేస్తున్నాము. కాని మన ప్రణాళికలు పెక్కురంగాలలో ఆశించిన విధముగా ఫలితాలను సాధించలేదు అవధాలు అమలులో జాప్యములతోపాటే ముఖ్యాంశాలను పూర్తిగా సాధించలేకపోవడానికి కారణమవుతాయి అని వివరించారు. అట్టి లోపాలను సవరించడానికి మన మన ప్రయత్నిస్తున్నామన్నారు. ఇటీవల మనదేశముపై రెండు మూడు జరిగిన దురాక్రమణలు కూడా పరిస్థితులు ప్రజల ఇబ్బందులను మరి పెంచి వేశాయి రైతులకు నీటి సౌకర్యము నీటి సంబంధముగాకల కొరగను తీర్చడానికి ప్రభుత్వము సాయపడుతూ కృషి చేస్తున్నది. ప్రజలు గూడా ప్రభుత్వము చేస్తున్నకృషిలో చేదోడు వాదోడుగా ఉంచాలన్నారు.

హైదరాబాదునుండి నేటి ఉదయం ఇక్కడికివచ్చిన ప్రధాని శ్రీమతిగాంధి నెహ్రూను చూడటానికి విచ్చేసిన విధముగా అసంఖ్యాక ప్రజలువచ్చి స్వాగతము చెప్పారు. సమీప గ్రామాల ప్రజలు వేలాదిగా వచ్చి మామునూరు విమానాశ్రయ స్థలములో నిండిపోయారు. ప్రధాని విమానమునుండి దిగగానే స్త్రీలు, పిల్లలు, పురుషులు శ్రీమతి ఇందిరకు జై అంటూ హర్షధ్వానాలు చేశారు.

ప్రధానికి రెవిన్యూశాఖ మంత్రి శ్రీ ఎమ్. రామచంద్రారెడ్డి ఆరోగ్య మంత్రి శ్రీ కిషన్ ప్రసాద్ జిల్లా కలెక్టరు ఎం. ఎ. హలీం జిల్లాపరిషత్తు చైర్మన్ ధర్మారెడ్డి తెలంగాణా పాంతీయ సంఘము చైర్మన్ శ్రీ హనుమంతరావు స్వాగతమునిచ్చారు

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వెంట ఓపెన్ జీపులో ప్రధాని వరంగల్ వీధులగుండా వెళ్ళారు. వీధులన్నీ తోరణాలు స్వాగత ఆర్చిలతో అలంకరించబడినవి. రోడ్డుకు ఇరువైపులా వేలాది ప్రజలుగుమిగూడి శ్రీమతి గాంధి దర్శనము చేసుకున్నారు.

ఎక్కువఉద్యోగావకాశాలు లభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎక్కడ పరిశ్రమలు కావాలని కోరుకున్నారని తాము ఎదురుచూస్తున్నామని ఇతర రాష్ట్రాలు గూడా ఇట్టికోర్కెలను అవసరాలను కలిగి ఉన్నాయని పారిశ్రామిక అభివృద్ధివల్లనే దేశ పురోగతి పెరుగగలదనడము సత్యమని ప్రధాని చెప్పారు

వివిధ ప్రాంతాలలో ఏకరవే పరిశ్రమలు ఎన్ని ఏర్పరచాలి అని నిర్ణయించేప్పుడు ప్రజలమీదగల భారము ప్రభుత్వానికిగల వనరులను దృష్టిలో ఉంచి తీసుకోవాలి. పరిశ్రమలు అవసరమే వాటితోపాటు విద్యను సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించాలి శీఘ్రగతిన పరిశ్రమలు అభివృద్ధి పొందడానికి ఆధునిక సాంకేతిక శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకొనవలెను. ప్రస్తుత ఇబ్బందులను చూచి ప్రజలు నిరాశా నిస్పృహలకు లోనుకాకూడదని ధైర్యముతో పరిస్థితులను ఎదుర్కొనాలి. రామన్న నేలలు బాలా గడ్డు కాలమని అన్నారు ప్రధాని.

పండిత్ నెహ్రూ మరణానంతరము శాస్త్రి వారివల్ల ప్రజలకుగల వేగిరాదరాలు అపారమని పండిత్ శాస్త్రి కలలను మనం వాస్తవము చేయాలని అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి కాకతీయ వైద్య కళాశాల కొత్త భవనాలను ప్రారంభోత్సవము చేశారు. నేటి సాయంత్రం కడపకు వెళ్ళి పోయారు.

నెట్టిస్థితిలో పి. యల్. 480

దిగుమతులను నిలిపివేయలేము

యం. పి. ల, శాసన సభ్యుల సమావేశములో ప్రధాని శ్రీమతి ఇందిర స్పష్టీకరణ

హైదరాబాదు, జూన్ 24

ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో పి. యల్. 480 దిగుమతులను నిలిపివేయడము సాధ్యంకాదనీ, అసంతృప్తమనీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తమ అభిప్రాయం వెలిబుచ్చారు.

పి. యల్. 480 దిగుమతులు మొదలైనప్పుడు జాతు వ్యతిరేకించామని ప్రస్తుత పరిస్థితిలో నిలిపివేసే ప్రశ్న లేకత్తు కూడదని, దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగేకొలది క్రమముగా దిగుమతులు తగ్గించుకోవచ్చునని పి. యల్ ఇక్కడ జరిగిన రాష్ట్ర శాసనసభ పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వివరించారు

మామూలు తగాదాలలో ప్రజలు ఎంతో శక్తి వృథాచేసుకొన్నా విస్మరించి పని చేయగలరని, ప్రజల శక్తి సామర్థ్యాలపై, ఐకమత్యంపై తనకు విశ్వాసమున్నదని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

దేశాలలో సహకారం, పక్షపాతము పెంచుకోవాలన్న ఆశయాలను మన దేశములో కూడా జనులు పరిశీలించి నప్పుడు ఈ సమస్యలనుండి మనము అయటపడగలమని, ఆత్మ విశ్వాసము పెంపొందగలదని శ్రీమతిగాంధి ఉద్బోధించారు.

రూపాయి తగ్గింపు ప్రకటి తెస్తూ ప్రధాని పరిస్థితుల ఒత్తిడివల్లనే అలా చేయడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరాలుగా దేశ పరిస్థితులు శీఘ్రముగా వున్నాయని రాబోవు 6, 7 నెలలు ఇంకా గడ్డుగా వుంటాయని అని చాటగలిగితే అభివృద్ధి వేగంగా సాగుతుందని శ్రీమతి ఇందిరా గాంధి అభిప్రాయం వ్యక్తంచేశారు.

బాగ్లో ప్రధాని గురించి ప్రసంగిస్తూ ఆ ప్రధానిగా సంస్కారం ప్రజలు భరించే శక్తియు అధారపడి వుంటుందని, ప్రధానికను ఆర్థిక విషయాలతో ముడిపెట్టడం కూడదనీ, "మనం మన భౌతికశక్తి సాముర్థ్యాలను గురించి మనకేది ముఖ్యమో దానిని గురించి చర్చించుకోవడం శ్రేయస్కరమని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు

స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరా గాంధికి స్వాగతం చెప్పారు.

కత్తిపోట్లకు ముగ్గురి మృతి

రెండు గ్రామాలలో జరిగిన సంఘటనలు

హైదరాబాదు, జూన్ 24

విశాఖపట్టణంజిల్లా పెద్దపాడులో గత బుధవారంరాత్రి ఇద్దరు కత్తిపోట్లకు గురై మరణించారు

గత మంగళవారం నెల్లూరుజిల్లా బోడుకుంపాడులో వడవోరు మంది ఒక ఇంటివద్ద జయట పడుకొనిఉన్న ఒకతన్ని కత్తితో పొడిచి చంపాడు. ఆతని భార్యను రాళ్ళతో కొట్టారు.

త్రిపురాలో వరదలవల్ల పల్లిన నష్టము

కలకత్తా, జూన్ 24

ఈ సంవత్సరం త్రిపురాలో వచ్చిన వరదలవల్ల సల్లురు చనిపోయారు. లక్షలు పైగా ప్రజలు ఈ వరదలవల్ల కష్టనష్టాలకు లోనయినారు

త్రిపురా ఉత్తర భాగానికి వరదలవల్ల ఎక్కువ నష్టము కల్గింది. 44 చదరపు మైళ్ళ ప్రాంతం ఇంకావరద నీటిలో ఉన్నది

భట్టిప్రోలులో మిల్లుయజమాని అరెస్టు

తెనాలి, జూన్ 24

కిలో 64 పైసలకు మారుగా అక్కుళ్ళ బియ్యాన్ని 80 పైసలకు కిలో చొప్పున అమ్మినందుకు గుంటూరు లోని ప్రత్యేకపోలీసు అధికారి భట్టిప్రోలులోని ఒక బియ్యంమిల్లు యజమానిని అరెస్టుచేశారు.

కొన్ని బృహత్ ప్రాజెక్టుల నిర్మాణము కేంద్ర స్వాధీనము

పరిశీలనలో వున్నట్టు శ్రీఫకరుద్దీన్ వెల్లడి

ఎర్నాకులం, జూన్ 24

దేశంలోని కొన్ని బృహత్ నీటి పారుదల ప్రాజెక్టుల, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రము చేపట్టి నిర్వహించాలని యోచిస్తున్నదని విన్న ఇక్కడ కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహ్మద్ చెప్పారు.

కేంద్రము నిర్వహించిన పథకములో పని త్వరగానూ సమర్థముగానూ జరగగలదని ఆ ప్రాజెక్టుల నిధులను మరో శాఖకు మళ్ళించడం జరగదని అయన స్పష్టీకరించారు.

కేరళలో ఐదు రోజులపాటు పర్యటించే నిమిత్తము ఇక్కడికి వచ్చిన శ్రీ ఫకరుద్దీన్ విలేఖరులతో ముచ్చటిస్తూ పయి సంగతులు వెల్లడించారు.

భారత్ కుజపాన్ రసాయనిక ఎరువుల కానుక

ముంబాయి జూన్ 24

జపాన్ రెడ్ క్రాస్ సంస్థ పంపిన 8 వేల టన్నుల ఎరువులను లాంఛనముగా భారత రెడ్ క్రాస్ సంస్థకు జాతీయ శాఖ ఉపాధ్యక్షులు డాక్టరు ఆర్. జి. కృష్ణన్‌కు జపాన్ కాన్సుల్ జనరల్ టి. కిజిమా చేతు లాంఛనముగా అప్పగించారు. జపాన్ ఇచ్చిన ఎరువులలో 5 వేల టన్నుల యూరియా 2వందల టన్నుల అమోనియంఫాస్ఫేట్ వెయ్యి టన్నుల అమోనియం సల్ఫేటు కలదు.

ఈ ఎరువులు ముంబాయి, ఆంధ్రప్రదేశ్ మైసూర్ రాష్ట్రాలలోని అవసరమైన ప్రాంతాలలో పంచబడుతాయి.

ఇంతకు కిందట జపాన్ ప్రభుత్వము పెంగాలుకు 10 వేల టన్నుల బియ్యాన్ని, 8 వేల టన్నుల రసాయనిక ఎరువులను ఇచ్చింది.

నిజామాబాద్ జిల్లా పరిషత్తు స్కూళ్లు పరీక్షా ఫలితాలు సంతృప్తికరం

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాదు, జూన్ 24

నిజామాబాదు జిల్లాపరిషత్తు స్కూలులో మల్టిపర్పస్, హైస్కూల్, ఎస్. ఎస్. సి. ఫలితాలు చాల సంతృప్తికరముగా ఉన్నాయి అర్హులు హైస్కూల్స్‌లో 42 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి వెల్లడించారు.

14 మాధ్యమిక పాఠశాలలకు అప్‌గ్రేడ్ చేయుటకు, 4 మ్యాట్స్‌లో హైస్కూల్ ఎస్. ఎస్. సి. తరగతులకు ప్రారంభిస్తానని అయన పేర్కొన్నారు.

జూలై 8 వ తారీఖునాడు ప్రధాన ఉపాధ్యాయుల సమావేశము ఏర్పాటు చేయుటకు నిశ్చయించబడినదనీ, ఇట్టి సమావేశములో విద్యార్థులని పెంచుటకు ఇంకా ఇతర విషయములు చర్చిస్తామని అయన తెలియజేశారు.

నిజామాబాదు జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఫలితాలు సంతృప్తికరముగా లేవని అధికారవర్గాలవారా తెలుస్తున్నది.

ప్రయివేటుపాఠశాలలలో ఫలితాలు సంతృప్తికరముగా ఉన్నట్లు వారు చెప్పుకొనుచున్నారు. ప్రభుత్వం తగు చర్య తీసుకొనవలయునని పట్టణ ప్రజలు ఆశ్చర్యపడుతున్నారు.

అంతర్జాతీయ సామరస్య సాధన కృషికి బహుమతులు

ప్రతిపాదనలు పంపే గడువుతేదీ ఆగస్టు 31 వరకు పొడిగింపు

న్యూఢిల్లీ, జూన్ 24

అంతర్జాతీయ సామరస్య సాధనకై కృషిచేసినవారికి నెహ్రూ పురస్కారం 1965 వ సంవత్సరపు బహుమతులు ఇవ్వడానికి ఏర్పాటైన నిర్ణాయక సంఘానికి వివిధ సంస్థలు పేర్లు సూచించడానికి గడువు తేదీ 1966 ఆగస్టు 31 వరకు పొడిగించారు. ఆయా సంస్థలు లేక సంఘాలు తమ ప్రతిపాదనలు భారత సాంస్కృతిక సంఘానికి (ఆజాద్ భవన్ న్యూఢిల్లీ) అందచెయ్యవలసి వుంటుంది. ఈ నిర్ణాయక సంఘంలో పూర్వపు సభ్యులు, మన పార్లమెంటు సభ్యులు సమితిలో సభ్యత్వంకల దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, సమితి కార్యదర్శి శాంతి, తులనాత్మక అంతర్జాతీయ సామరస్య సాధనకై కృషి చేస్తున్న వివిధ సంఘాలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు విశ్వవిద్యాలయాలలో తరిప్రాతి అధ్యయన శాఖల అధిపతులు సమితిలో ప్రసంగ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థలలో పని చేసేవారికి పెట్టిన ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహించినవారు, సమితిలో సభ్యత్వంగల దేశాలలో భారతీయ ప్రతినిధి సంఘాల నాయకులు, భారతదేశంలోని విదేశీ ప్రతినిధి సంఘాల నాయకులు ఇందు నిమిత్తం ప్రతిపాదనలు పంపవచ్చును. విడిగా వ్యక్తులెవరూ ఈ బహుమతి నిమిత్తం దరఖాస్తులు పంపుకోడానికి వీలులేదు.

ఈ బహుమతి కింద లక్ష రూపాయలు నగదుతోపాటు ప్రశంసా పత్రం కూడా ఇస్తారు ఈ సొమ్ము మొత్తం విదేశీ మారకంలోకి మార్చుకోవచ్చును. అంతర్జాతీయ సామరస్య సాధనకై కృషిచేసినవారుగా నిర్ణయించిన ఇద్దరికు వ్యక్తులకు కలిపి ఈ బహుమతి ఇవ్వవచ్చును జాతి, కుల, మత, స్త్రీ పురుష వివక్షతలేకుండా ఎవరికైనా ఈ బహుమతి ఇవ్వగలరు.

ప్యాసింజరు రైలు మీద వైనం దాడి

ప్రయాణీకులను దోచుకొని, రైలు పెట్టెలను ధ్వంసం చేసిన వైనం

గుల్బర్గా, జూన్ 24

గుల్బర్గా స్టేషనులోఆగిన రాయచూరు-పూనా ప్యాసింజరు రైలు మీద 25 వేల మంది ప్రదర్శకులు దాడిచేశారు రైలు మీద రాళ్ళ వర్షం కురిపించారు. ఇందువలన రైలులో వచ్చిన పోలీసులకు గాయాలు తగిలాయి.

కేంద్రం నియమించిన ఏకసభ్య సరిహద్దు నిర్ణయ కమీషన్‌కు వ్యతిరేకముగా ఆందోళనజరుపుతున్న మైసూరు ప్రదర్శకులు ఈ దాడికి ఒడిగట్టారు

రైలు స్టేషన్‌లో ప్రవేశించ వీలు లేకుండా వందమంది విద్యార్థులు రైల్వే లైనుమీదపడుకున్నారు. చివరకు వేలమంది ప్రదర్శకులు అడ్డువచ్చి రైలును ఆపారు.

ప్రదర్శకులు రైలుపెట్టెలలో ప్రవేశించి ప్రయాణీకులసామానులనుదోచుకున్నారు. రైలు పెట్టెలఅద్దాలను ధ్వంసం చేశారు. ఒక్క తోగీకూడా వీరు విడిచిపెట్టలేదు.

పాకిస్తాన్‌కు వడ్డీలేకుండా ఆరు కోట్ల డాలర్లు చైనా అప్పు

ఈ సొమ్ముతో ఇంజనీరింగ్ పరిశ్రమలు నిర్మించి ఇచ్చుటకు చైనా ఒప్పందము

కరాచీ, జూన్ 24

చైనా సాంకేతిక, ఆర్థిక సహాయంతో, పాకిస్తాన్‌లో భారీ ఇంజనీరింగు పరిశ్రమలు ఏర్పాటు చేయుటకు, పాకిస్తాను చైనాలమధ్య ఒక ఒప్పందం జరిగింది.

ఇందుకు వడ్డీ లేకుండా ఆరుకోట్ల డాలర్ల ఋణాన్ని చైనా పాకిస్తాన్‌కు ఇవ్వటానికి నిశ్చయించింది.

పాకిస్తాను రైలుమార్గ రోడ్డు నిర్మించే సాధనాలు, రైల్వే పరికరాలు, సిమెంటు, చక్కెర కర్మాగారాలు నిర్మించబడుతాయని ప్రకటించారు.

లారీని అపి రు. 3 వేల అపహరణ

హైదరాబాదు, జూన్ 24

మెదక్ జిల్లా జహీరాబాద్ వద్ద 16 మంది దారిదోపిడి ఒక లారీని ఆపి దాని డ్రైవరు వద్దగల రు. 3 వేలను అపహరించారు. డ్రైవర్ను కొట్టారు.

విడుగుపడి ముగ్గురి మృతి

హైదరాబాద్ జూన్ 24

నిజామాబాదుజిల్లావిచుకొండగ్రామములో విడుగుపడి ముగ్గురు మరణించారు. ఈ సంఘటన నిన్న జరిగింది

జూన్ నెలాఖరున ప్రధాని చేసాగర ప్రాజెక్టు పారంభోత్సవం

హైదరాబాద్, జూన్ 24

నాగార్జున సాగర్ ప్రాజెక్టులో పాటు తుంగభద్రా హైలెవెల్ కాలువను కూడా వచ్చే నెలాఖరులోగా ప్రారంభోత్సవము చేయడానికి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అంగీకరించారు. గవర్నరు శాసనసభ్యుల సమావేశంలో ప్రధాన మంత్రికి స్వాగతము చెబుతున్న సందర్భములో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈవిషయము వెల్లడించారు.

గంగోత్రి శిఖరం అధిరోహణ

న్యూఢిల్లీ, జూన్ 24

21350 అడుగుల ఎత్తు ఉన్న గంగోత్రి శిఖరాన్ని గుజరాత్ విశ్వవిద్యాలయ పర్వతారోహక బృందము జూన్ 20న అధిరోహించినదని తెలుస్తున్నది.

డాక్టర్ శుక్లా నాయకత్వము వహించిన ఈ బృందములో అధికంగా విద్యార్థులే ఉన్నారు.

సుకర్నో దేశంలో చుక్కెదురు

జకార్తా, జూన్ 24

ఇండోనీషియా పాలనా యంత్రాంగమైన అత్యున్నత రాజ్యాంగ కార్యవర్గం నిన్న ప్రెసిడెంట్ సుకర్నో విధానాలను ఖండించినది. తన విధానాలు సక్రమమైనవని సుకర్నో సమర్థించుకున్నా ప్రయోజనం లేకపోయింది

దేశ జాతీయ గణాభ్యుదయ నిమిత్తం నిర్మించాలని సుకర్నో ఆదేశించిన కర్నాల్ మవుసీ పథకాన్ని ప్రజాసంఘాలతో సంఘంతో కిక్కిరిసిన సభా భవనంలో ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యం ఒక వాయకుని రక్షణలో వుండవలసిందే కాని నియంత్రణ లేని స్వేచ్ఛలలో కాదని స్పష్టంగా అన్నాడు.

గత అక్టోబరు 1వ తారీఖు క్రమంగా పలుకుబడి అధికారం సన్నగిల్లిపోతూవున్న సుకర్నో తన గైడెడ్ ప్రజాస్వామ్యాన్ని మరోసారి సమర్థించుకొన్నాడు

సుకర్నో అసలు గత మార్చి 11వ తేదీనాడు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించి సుహార్తోను బర్తరఫ్ చేసి ప్రస్తుత తిరుకరాలంమున నిన్న కార్యవర్గ సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

కమ్యూనిజాన్ని పరిరక్షించాలన్నా దేశం మొత్తంలో రూపురేఖలని నిన్న ప్రసంగించిన మిగతా సైనికాధికారులు కూడా డిమాండ్ చేశారు.

ఈ సిఫారసులన్ని సమర్థిస్తూ మేధావులు, ఉపాధ్యాయులు, కళాకారులు, రచయితలు, రైతులు, ప్రతినిధులు కూడా ప్రసంగించారు.

ప్రధానికి క్రైస్తవ సంఘం చే మెమోరాండం

హైదరాబాద్, జూన్ 24

రాష్ట్ర శాసనసభలో, ప్రభుత్వ ఉద్యోగాలలో తమకు రిజర్వేషన్ ఉండాలని ఇండియన్ క్రైస్తవ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ కోరుతున్నది.

నిన్న ఇక్కడ భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి సమర్పించిన ఒక మెమోరాండంలో పై అంశాన్ని కోరుతూ క్రైస్తవులు మెజార్టీ జాతిపై విశ్వాసము ఉంచినా వారిని దిగ్భ్రమ్యము చేయడము జరిగిందని ఈ సంఘము వాపోతున్నది.

నాగాలాండ్ మంత్రి హైద్రాబాద్ సందర్శన

హైదరాబాదు, జూన్ 24

నాగాలాండ్ ఆర్థిక, విద్యుత్, శాఖామంత్రి శ్రీ వోకి హెచ్. సాము జూన్ 29వ తేదీన బెంగుళూరు నుంచి విమానములో హైదరాబాద్ చేరుతుంటారు. వీరితోసాటు వీరి అంతరంగిక కార్యదర్శి కూడా విచ్చేస్తారు. వీరు 30వ తేదీన సాయంకాలం 7 గంటలకు తిరిగి బొంబాయికి ఇయలుదేరి వెళ్తారు. రాజధానిలోవుండే సమయంలో వీరికి లోక్ పూజా అతిథిగృహంలో బసఏర్పాటు చేయబడుతుంది.

నిరిసిల్లా పండితునికి ప్రభుత్వ అవార్డు

హైదరాబాదు, జూన్ 24

నిరిసిల్లాకు చెందిన ఒక పండితుడు శ్రీ అచ్చిన్నపల్లి సోమార్యస్వామి గౌరవార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రు 116 లు బహుమతిగా నమర్పించినది.

రైలు ప్రమాదానికి తోనయిన వారికి ప్రధాని నిధి నుండి విరాళం

న్యూఢిల్లీ, జూన్ 28

లాడ్నూన్ రయిలు ప్రమాదములో మరణించినవారికి సహాయంగా భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ప్రధాని నిధి నుండి రు 7,500 లు రాష్ట్రానికి పంపారు.

ఆ ం జ లి

అవరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 74815
ఆఖరి 2 ఆటలు
ఈ 10-30 లకు

దే శ ద్రో హు లు
(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, జంధ్యాల రావు, రేలంగి, దేవిక, జానకి.
రేట్లు: 60 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80

నేటి రాత్రి
రామకృష్ణ, ఎన్ ఏ టి వారి:

శ్రీ కృష్ణ పాండవీయం

దర్శకత్వం:
ఎన్. టి. రామారావు
సంగీతం: టి. వి. రాజు.
తా: ఎన్. టి రామారావు, శా. ఆర్. విజయ.

జగత్ టాకీస్
సైదాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

22వ మహత్తర వారం
హాస్యరస పోషణతో భక్తిపంథాలో రాష్ట్రం రంగరించిన మహోజ్జ్వల వివాదచిత్రం.
శ్రీదేవి ప్రొడక్షన్స్
పరమానందయ్య శిష్యులు
(తెలుగు)

దర్శకత్వం: సంగీతం:
సి. పుల్లయ్య కుంటిసాల
తా: యన్.టి. రామారావు, పద్మశ్రీ, బి. జాగయ్య, యస్. విజయలక్ష్మి, శోభన్ బాబు.

పాత్రిక్ ఫిల్మ్స్ వారి
ఆటలు: 2-15, 6-00, 9-30
ప్రభాత్ - విశాఖపట్నం
వెంకటలక్ష్మి - ఇమ్లీబన్
పూజా పిక్చర్స్ వారి

నేడే చూడండి
సువర్ణా ఫిల్మ్స్ వారి:

ఆటబొమ్మలు

* ఎన్.వి. రంగారావు, శాంతారావు, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, రమణారెడ్డి, సత్యనారాయణ.

రీగల్ టాకీస్
కైరతాబాద్, హైదరాబాద్
ఆటలు: 8-15, 6-30, 9-30
—ఎస్. ఎన్. ఎ. పి. రిలీజ్

ఆంధ్రమాస పంచాంగము సం.
ఆషాఢ శుద్ధ సప్తమి
ఉ 7-58 ఉత్తరఫల్గుని సా 6-38
రాత్రి 7 88 మొ: 4-9 వరకు
(జాతిజాతీయదినము : 4-4-1989)
25-6-1989 శనివారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 56230

1989 జూన్ 25 శనివారం

చిన్న "కర్మాగారాలు"

—(శ)—

ప్రధాని నగరంలో కాలుపెట్టి నప్పటినుండీ, ఐదవ కర్మాగార స్థాపనవిషయంపై వారితో స్పష్టమైన ప్రకటన చేయించుటకు మన ముఖ్యమంత్రి చేయని ప్రయత్నం లేదు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ లాల్ బహాదూర్ స్టేడియంలోనూ, శాసనసభ్యుల సమావేశంలోనూ ప్రసంగించారు. ఈ రెండు సందర్భాల లోనూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఐదవ ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్టణం లోనే ఏర్పాటు చేస్తామని ప్రధాని ప్రకటించాలని, అందుకు కోర్కెను మన్నించాలని విజ్ఞప్తి చేశారు.

వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులూ ఈ విషయంలో ప్రధానికి విజ్ఞానవత్తాన్ని అందజేశారు. విశాఖలో ఐదవ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని వీరు ప్రధానికి నచ్చచెప్పచూడారు.

కాని ఏ సందర్భంలోనూ ప్రధాని పొరబడలేదు. ఏ సందర్భంలోనూ విశాఖలో కర్మాగారం ఏర్పాటవుతుందని చెప్పలేదు. అధికారి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షుడుగా "బ్లాస్టుఫర్నేస్" పెట్టి దానికే ఐదవ ఉక్కుకర్మాగారమని నామకరణం చేసే విషయము కూడా వీరు ప్రస్తావించలేదు.

ఏ విషయాన్ని స్పష్టంగా చెప్పక, వినరుల కొరత దృష్ట్యా పెద్ద కర్మాగారపు ఏర్పాటును విరమించదలచినట్లు, చిన్న వైశేషికాగుంటాయని భావించినట్లూ చెప్పారు.

భారీ కర్మాగారాలు అర్థికంగా లాభదాయకమనీ, సొమ్ము కూడా పొదుపవుతుందనీ సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వనరులు లేనప్పుడు భారీ కర్మాగార నిర్మాణాన్ని వాయిదా వేయటం మంచిది.

చిన్న కర్మాగారం పెట్టి, దానిని భారీ కర్మాగారంగా మార్చే ప్రయత్నం ఏ విధంగా లాభకరం? చిన్న కర్మాగారం నిర్మాణం లాభసాటి వ్యాపారం కాదు; అటువంటప్పుడు, అట్టి దాని నిర్మాణానికి కోట్లుఖర్చు చేసి, దానిఫలితాలుపొందుటకు సంవత్సరాలతరబడి వేచిఉండటం ఎంతవరకు విజ్ఞతనిపించుకొంటుంది?

మనం కొన్ని పరిశ్రమలను కడ్డాలరాచూస్తున్నాం. వాటి మీద కోట్లుఖర్చుచేసినా, వాటి ఫలితాన్ని అనుభవించే భాగ్యం మాత్రం ప్రజలకు అబ్బలేదు. ఇందుకు మన నాగార్జునసాగర చక్కని ఉదాహరణ.

ఈ పరిస్థితులలో ఐదవ కర్మాగారాన్ని ముక్కచక్కలు చేసి, చిన్న వాటిని నిర్మిస్తాం అనటం సబబా?

ఈ ఐదవ ఉక్కు కర్మాగార నిర్మాణం అన్నది దురదృష్ట వశాత్తూ రాష్ట్రీయ దురభిమానాల జూదంలో పాచికయిపోయింది. కేంద్రం ఏ రాష్ట్రం వారికీ అసంతృప్తి గలుగచేయదలచలేదని, దాని ధోరణి దీనిని గమనించవచ్చు. దురదృష్టవశాత్తూ మనకు కేంద్రంలో ఉన్న బలుకుబడి తక్కువ కావటంతో, మనకు కేటాయించిన నిర్మాగారానికి ముక్కచక్కలయ్యే స్థితి యేర్పడింది.

ఇదే ఆటు మైసూరులో లేక ఇటు మధ్యప్రదేశానికో కేటాయించబడినట్లయితే దానికి జుర్గతిట్టి ఉండేదికాదు. వీరిని సంతృప్తి పరచాలి కనుక కేంద్రం ఈ కర్మాగారాన్ని చక్కలుచేసి పంపకం చేయచూస్తున్నట్టు ప్రధాని ప్రకటనలను బట్టి గమనించవచ్చు.

ఈ విధంగా రాష్ట్రీయ దురభిమానం జాతీయ ప్రయోజనాన్ని దెబ్బతీసింది. దురభిమానాలను అణచి జాతీయ ప్రయోజనాలను కాపాడవలసిన కేంద్రమే దురభిమానుల వత్తిడికి లొంగితే, ఇక దేశం ఏమయ్యేట్లు?

పైగా పైరెండు రాష్ట్రాలలోనూ కాంగ్రెసుపార్టి ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. స్వపక్షీయులు కనుక ప్రభుత్వం వారికి నచ్చచెప్పటం సుళువు; వినక మొండికేస్తే, శిక్షణాయుధాన్ని చూపి, దేశప్రయోజనాల కనుగుణంగా వర్తించుమని హెచ్చరించవచ్చు. ఇలా చేయక కేంద్రం జాతిప్రయోజనాలకు భంగకరమే అయినా వారిని బుజ్జగించచూడటం అపరాధం.

ఈ లొంగుబాటు విధానపు దుష్ఫలితాలప్పుడే పంజాబులో కాపాడుకున్నాయి. జాతీయ ప్రయోజనాలను వ్యతిరేకిస్తున్న వర్గాన్ని అకాలీదళ్ పార్టీలోని ఒక వర్గమే కాస్తచల్లగా అణచివేసి, అనుకూలపరిస్థితులకూ, జాతీయశ్రేయస్సుకూ అనుగుణముగా వర్తించక, కేంద్రం రాష్ట్రపతిపాలనను ప్రవేశపెట్టి విశ్వసించింది ఒకప్పు సవరణకు మరికొన్ని తప్పులు చేసినట్లు. రాజ్యాంగాశయాలకు వ్యతిరేకంగా శాసనసభను తాత్కాలికంగా రద్దుచేసి అవసరమైనప్పుడు ప్రాణప్రతిష్ఠ చేయాలని కేంద్రం యోచిస్తున్నది మంత్రివర్గాన్ని రద్దుచేసి, శాసనసభను బతుకనిస్తే చట్టరీత్యా అశ్వత్థామలాలువస్తాయని, రాష్ట్రపతి ముక్తిపత్రంతో రాజీనామా చేయించారు.

ఈ అనుభవం తర్వాతనైనా కేంద్రం రాష్ట్రీయ దురభిమానాన్ని ఏర్పాటీవారు ఏవర్గం వారు అనుసరించినా అణచివేయుటకు కేంద్రం కంకణం కట్టుకోవాలి.

ఐదవ ఉక్కుకర్మాగార నిర్మాణం వనరులకొరతవల్ల వాయిదా వేయవలసివస్తే వాయిదా వేయాలి. ఇది జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా వుంటుంది. అంతేగాని, దానిని ముక్కచెక్కలుచేసి, మొరిగే ముక్కల నోటికొట్టుటకు ప్రయత్నించటం మాతరం కమార్హం కాదు. ఇది అంధ్రప్రజల ప్రయోజనాలకేకాక, జాతి ప్రయోజనాలకే హానికరం.

ఇలాగే బ్లాస్టుఫర్నేస్ పెట్టి, దానికే ఐదవఉక్కుకర్మాగారం అని నామకరణం చేయుమని అర్థించుటకూడా ఆంధ్రుల ప్రయోజనాలకు భంగకరమైన చర్యే.

భారతజాతి ప్రయోజనాల దృష్ట్యా ఐదవఉక్కుకర్మాగారం భారీ కర్మాగారంగానే అవతరించాలి. కర్మాగారీయం మాచించినటుల అది విశాఖపట్టణంలోనే ఉండకూడదు.



తమ రాష్ట్రాలలో నిరంతరము అనావృష్టికి గురి అయిన పాంతాల అభివృద్ధి పరచే విషయమై ఈనెల 19న ఎగువ తిరుపతిలో మైసూర్, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు సమావేశమై చర్చించారు. ఈరాష్ట్రాలలోని కాటక ప్రాంతాలకు సహాయ చేయడానికి జాతీయ పథకాన్ని ఒకటి రూపొందించమని కేంద్ర ప్రభుత్వాన్ని ప్లానింగ్ కమీషన్ ను కోరారు.

రూపాయి మారకం విలువ తగ్గింపువల్ల ఉత్పత్తి పెంపుదలకు ఇతోధిక వికాశాలు

న్యూఢిల్లీ, జూన్ 24

ఇటీవల కొంతకాలంగా దిగజారిపోతున్న ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచేందుకుతేదా ఇకనుంచి శీఘ్రంగా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు రూపాయి మారకం విలువ తగ్గించడం జరిగిందని భావించవచ్చును. మనం శీఘ్రంగా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఈ చర్య ఉపకరిస్తుంది. అయితే ఈ మార్పువలన కలిగే పరిస్థితులను మనకు అనుకూలంగా మలచుకోవలసి ఉంటుంది. అవసరపడు సన్నద్ధుల దిగుమతి చాలావరకు తగ్గించి ఎగుమతుల మూలంగా ఇంకా ఎక్కువ ఆదాయం సంపాదించడానికి కృషిచెయ్యాలి. అభివృద్ధి కార్యక్రమాలకు మూలధనమే దిగుమతి చేసుకొన్న సరుకులు యంత్రాలు మొదలైనవి ఉపయుక్తం అయ్యేలా చూడాలి. ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి ఉత్పత్తి పెంగేలా చూడాలి. ఇందువల్ల ఎగుమతులకు సరుకు పుష్కలంగా లభిస్తుంది.

గడచిన మూడు ప్రణాళికలలోనూ మనకు అవసరమైన ఇనుము, రబ్బరు వస్తువుల ఉత్పత్తి, బిమిత్రం చిన్నవి, పెద్దవి అనేక ఫ్యాక్టరీలు నెలకొల్పడం జరిగింది. దీనిమూలంగా లాభాలు రావలసివున్నా, ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలన్నా ముడి సరుకులు, విడిభాగాలు, యంత్రాలు మొదలైనవన్నీ కావలిసిన మేరకు అవి చిన్నంగా సరఫరాఅవుతూ వుండాలి. సరఫరా పరిమాణం తగ్గినా ఉత్పత్తి దెబ్బతింటుంది. మన ఫ్యాక్టరీలు కొన్ని విషయాలలో దిగుమతులపై ఆధారపడక తప్పడంలేదు. కొన్ని ఫ్యాక్టరీలకు ముడిసరుకులు విదేశాలనుంచి దిగుమతి అవుతున్నాయి. మరికొన్ని ఫ్యాక్టరీలకు ముడి సరుకులు విదేశాలనుండి దిగుమతి అవుతున్నాయి. మరికొన్ని ఫ్యాక్టరీలకు విడిభాగాలు, యంత్రాలు దిగుమతి అవుతున్నాయి. ఆయా ఫ్యాక్టరీల ఉత్పత్తి పెరిగిన కొద్దీ ఈ దిగుమతులు పెరుగుతాయి. ఈ దిగుమతుల బిమిత్రం మనకు పూర్వకంటె క్రమంగా ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం అవసరం అవుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా విదేశీ మారక ద్రవ్యం కొరత ఎక్కువగా ఉండడంవలన ఫ్యాక్టరీల అవసరాలు తీర్చలేకపోతున్నాం. ఆయా ఫ్యాక్టరీలకు అవసరమైన మేరకు విదేశీ మారక ద్రవ్యం కేటాయించలేకపోతున్నాం. దేశంలో ఫ్యాక్టరీలు అన్నింటిలోనూ పూర్తి ఉత్పత్తి శక్తి మేరకు ఉత్పత్తి సాధించడానికి అదనంగా రూ. 200 నుంచి 250 కోట్లు విలువచేసే ముడి సరుకులు యంత్రాలు, విడిభాగాలు మొదలైనవి దిగుమతి చేసుకోవలసి ఉంటుంది.

మన ప్రభుత్వం కొన్ని విదేశాలలో జరిపిన వంపిడింపుల ఫలితంగా పాతికోట్లకు కాగ ఇతరమైన వాటికి పూర్వం కంటె ఎక్కువ సహాయం అందదెయ్యడానికి ఆయా దేశాలు అంగీకరించాయి. ఈ సహాయం ప్రాతిపదికలు లభించే సహాయంకంటె భిన్నమైనది. బొగ్గారో ఉక్కు కర్మాగారం ప్రాతిపదికలు రష్యా యిస్తా సహాయంవంటిది లేదు. అటువంటి సహాయం కేవలం కొన్ని ప్రత్యేక ప్రాతిపదికలకోసం ఇతర కార్యక్రమాలకు ఉద్దేశించినది. సహాయం కింద అందిన సొమ్ము మన పరిశ్రమల విస్తరణకు అవసరమైన వన్నీ విదేశాలనుంచి తెప్పించుకోడానికి వినియోగించవచ్చును. ఈ సహాయం ఇంకా ఎక్కువగా అందితే మన ఫ్యాక్టరీల అవసరాలకు అనుగుణంగా పూర్వంకంటె ఎక్కువగా ముడిసరుకులు, విడిభాగాలు మొదలైనవి నిదే శాలనుంచి తెప్పించుకోడానికి మనకు వీలుకలుగుతుంది. ఈ విషయాలు దృష్టిలో ఉంచుకొంటే ప్రభుత్వం దిగుమతులకు సంబంధించిన విషయం విశాలంగ నలు త్వరలో పడలించడం జరుగుతుందని ప్రకటించింది. అంటే భారీ యంత్రసామగ్రులు లేదా తయారీ వస్తువులు ఇంకా ఎక్కువగా దిగుమతి చేసుకొంటామని కాదు దీని అర్థం ముడిసరుకులు, యంత్రాలు విడిభాగాలు మొదలయినవాటి దిగుమతికి సంబంధించి మాత్రమే ఈ చర్య తీసుకొంటారు. ముడిసరుకులు ఫ్యాక్టరీలకు ఇంకా ఎక్కువగా తెలిగ్గా సరఫరా అయ్యేలా చూడడానికే ఇలా దిగుమతి నిబంధనలు సడలిస్తున్నారు. దేశములోని వివిధ పారిశ్రామిక సంస్థలను తమ అవసరాలు ఏమిటో ప్రభుత్వానికి తెలియచేయవలసిందిగా కోరడమైంది. పెద్ద ఫ్యాక్టరీలకంటె అనేక చిన్న తరహా పరిశ్రమలకు ఈ సందర్భముగా ఎక్కువ సహాయము చెయ్యడము జరుగుతుంది ఉత్పత్తి శక్తి పెరిగి పెరిగి ఎగుమతులు మూలముగా మనకు ఇంకా ఎక్కువ ఆదాయము లభించగలదని ఆశించబడుతోంది.

వియత్నాం యుద్ధంలో అమెరికా సైనికనష్టాలు

సైగాన్, జూన్ 24

గతవారం జరిగిన పైచిలకలలో 79మంది అమెరికా సైనికులు చనిపోయినట్లు అమెరికా సైనికాధికారులు చెల్లడించారు.

పెద్దఎత్తున యుద్ధకార్యాలు జరుగలేదు గనుక గతవారంలో సంభవించిన మరణాలసంఖ్య తగ్గింది.

ఇదేసమయంలో దక్షిణవియత్నాం సైనికుల మరణాలు 57మంది 175కు పెరిగాయి.

వియత్కాంగులు 8 బాలు 928 తమకు లభించినట్లు కూడా వీరు చెల్లడించారు.

భారత శిశుసంవర్ధన సంఘానికి 15వేల డాలర్ల విరాళం

త్రివేండ్రమ్, జూన్ 24

ఇండియాలోని చిన్న పిల్లలకు "న్యూట్రిషియస్ బిస్కట్లు" పంచడం కోసం శిశుపోషణ, శిశుసంవర్ధన అంతర్జాతీయ యూనియన్ కు భారత శిశుసంవర్ధక కౌన్సిల్ కు 15వేల డాలర్లు విరాళమిచ్చింది.

ఈ విషయం నిర్మి ఇక్కడ భారత శిశుసంవర్ధకసంఘ జనరల్ సెక్రెటరీ యం. వి. శ్రీమతి శ్యామలదురైరాజన్ చెల్లడి గారు ఆదివాసుల్లో బలహీనమైన పిల్లలకు కావలసిన పోషక పదార్థాలు పుష్కలముగా వున్నాయి

పోతంగల్ నెహ్రూ మెమోరియల్ యూత్ క్లబ్ ఎన్నికలు

నిజామాబాదు, జూన్ 24

పోతంగల్ కలాన్ గ్రామ ఎల్లారెడ్డి లో యూత్ క్లబ్ ఎన్నికలు ఇటీవల జరిగినవి. అధ్యక్షులు బి. శంకర్ గౌడు కార్యదర్శి ఎల్. జి. రాజం సహకార్యదర్శులుగా ఉపాధ్యక్షులు కె. సూర్య, ప్రచార్ రావు, సహాయకార్యదర్శి కె. విఠల్ రావు మెజారిటీతో ఎన్నికయినారు. గేమ్సు అండ్ స్పోర్ట్సు కెప్టెన్ లుగా జి. శంకరయ్య, శ్రీహరిరావు, బి. బాలాయణ, అనంతరావు నియమితులయినారు.

తరువాత జరిగిన బహిరంగ సభకు శ్రీ బి. శంకర్ గౌడు సర్పంచ్ అధ్యక్షత వహించారు. శ్రీ ముక్కటూరావు, జి.ఎన్. గౌడు, సయ్యద్ అలి, యాదిరెడ్డి రావు ఉపన్యసించినారు.

లేఖావళి

ఆకాశవాణి వంచనా శిల్పం

అయ్యా,

జూన్ ఇరవై రెండవ తేదీ రాత్రి పదు గంటల యాభై రెండు నిమిషాలకు ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంనుండి రూపాయి మారకము విలువ తగ్గింపుపై ఒక ప్రసంగం ప్రసారమైంది. ప్రసంగం చేసినవారు శ్రీవడ్లమూడి గోపాలకృష్ణయ్య అని చెప్పారు.

రూపాయి విలువ తగ్గింపు అంటే అదరణలో అది తగ్గింపు అనేదన్నారు. మన రూపాయి విలువ పూర్తిగా పెచ్చింది అంటూ వీరొక ఉదాహరణ ఇచ్చారు.

అమెరికాలో మీ కుటుంబానికు ఉద్యోగం చేస్తున్నవాడకుకొండి. వారికి నేత పంగా అయితే ప్రతి డాలరుకు ఇంతకుపూర్వం రు. 4.75 లభించేది. ("నాలుగుదెబ్బయైదు రూపాయలు" అని చెప్పారు) ఇపుడు "యేటాయాభై రూపాయలు" లభిస్తుందని చెప్పి "రూపాయి విలువ తగ్గింపు మనకు లాభమో నష్టమో ఇపుడు చెప్పండి" అని శ్రోతలకు ఒక ప్రశ్న వేశారు.

ఇలాగా మరొక ఉదాహరణ చెప్పి, ఈసారి వేలసంఖ్యలో లాభం చూపించి ఆకాశవాణి వారడ్రీ ప్రదర్శించారు.

ఇంతవరకూ ఏ ఆర్థిక శాస్త్రవేత్తా, ఆర్థికశాఖ మంత్రి శ్రీ వి. పి. సింగ్ గారు కాదరికూడా ఇంత చెప్పలేదు రహస్యాన్ని శ్రీ గోపాలకృష్ణయ్యగారు భేదించి, పండువలిచి చేతిలో పెట్టినట్లు వివరించగా, దాన్ని ప్రసారంచేసి ప్రజలకందించి ఆకాశవాణి హైదరాబాదు కేంద్రము వారు పుణ్యం కట్టుకొన్నారు.

మన దేశ సంపద మన దేశంలోనే ఉత్పత్తి పుతున్నదిగానీ అమెరికాలో మాత్రము కాదు మన వనరులను అమెరికాలో అమ్ముకొనుటవల్ల మనకు డాలర్లు లభిస్తాయి, మనవారు అమెరికాలో ఉద్యోగాలు చేసి సంపాదించే మన దేశంవారిలో అత్యల్పమన్న విషయాన్ని దాచకూడదు.

రూపాయి విలువ తగ్గింపునకుపూర్వము రు.4.75 రూపాయల నరుకును అమెరికాకు అమ్మినే ఒక్క డాలరు ఆదాయము వచ్చేది; ఇపుడు 7.50 రూపాయల నరుకును ఇస్తేగాని ఒక్క డాలరు లభించదు. ఇపుడు చెప్పండి రూపాయి మారకము విలువ తగ్గింపు మనకు లాభమో నష్టమో అన్న ప్రశ్న ముందు శ్రీ గోపాలకృష్ణయ్య జవాబు నిలువదు కారణం అది గారడీ కనుక.

రూపాయి మారకంవిలువ తగ్గింపు సంతోషదాయకమైనదే కాకపోయినా విధిలేక చేయవలసివచ్చినదని ప్రభుత్వం తెలుపుతున్నది. ఇందులో లాభనష్టాలు రెండూ ఇమిడి ఉన్నాయనీ, నష్టాన్ని హెచ్చుకుడా లాభాన్ని మాత్రమే అర్థించుటకు మనం కృషి చేయవలసి వుంటుందనీ అర్థమంత్రి శ్రీ కాచీంద్ర పాద సహితం చెప్పారు.

ఆకాశవాణి ప్రభుత్వ సంస్థ కనుక, ప్రభుత్వధోరణులను బహిరంగపరచటంలోనూ, దాచిపెట్టి ప్రభుత్వం చెప్పే పద్ధతిలో ప్రసారము చేయటంలోనూ తప్పులేదు.

దాన్ని పరిస్థితి వివరించి ఈ చర్య వల్ల దేశం లాభపడుతుంది ప్రజలుకోర్చి పనిచేయాలని చెప్పాలి గాని రూపాయి మారకం విలువ తగ్గింపువల్ల ప్రతి డాలరుమీదా సుమారు రు.2.75 అదనముగా వసూలు చేస్తున్నారు అని చెప్పటం మాత్రం మహాపరాధం. కుతర్కంతో దాన్ని సమర్థించబూనటం ప్రజల మోసగించటమే.

ఇప్పటికే అసమర్థతనూ, అశక్తత అవకతవకలాన్ని పోషిస్తున్న ఆకాశవాణి కేంద్రం, సంచలనాత్మకప్రకటనలు చేయటంకూడా ప్రారంభించి దారి తప్పుతే జరిగేదేమిటి?

ఇట్లు
కె.యస్ రెడ్డి
హైదరాబాద్.

బండమీదిపల్లెలో పశుగ్రాసానికి దడుతకు

అయ్యా!

చేతివరకు వర్షాలులేక విత్తులు వెదజల్లలేదు. రైతులు పశువులు, గ్రామము నిండివుంటున్నదల్లా అయ్యిపోయి నందువల్ల బీదరైతులు ఆకులజాలుకు నానాయాసలు పడుతున్నారు. ధర్మాపురం, దమిస్తాపురం కోడూరు తదితర చుట్టుపక్కల గ్రామాలప్రజలు కూడా పశువుల గ్రాసం నిమిత్తము చాలా ఆందోళన పడుతున్నారు. బీద ప్రజలు యిట్టి జామపరిస్థితులలో తమ కుటుంబ జీవితములు గడుపుకొనుట చాలా దుస్తర మైనదియంలో నోయలేని పశువులను రక్షించుట చాలా కష్టమైవున్నది. వరిగడ్డి వళ్ళ విగుధర 10.00లకు తక్కువ దొరుకుట లేదు చుట్టుపక్కల గ్రామాలలో ఎక్కడ చూచిన గడ్డిజాడలేదు. అకులజాలు లన్న వేసవున్న మరి ఆకులు లేవు. చీపురుచెట్లకు చిగురులేదు. వేపలకు ఏమియులేదు. జాట్టి యిట్టి పరిస్థితులలో పేదరైతులు జీవితకాలంలో మైపశువులకు మేకలుకేక కొన్నిపశువులు మరణించుచున్నవి. మరియు అక్కడనక కొనప్రాణములతో వున్నందువల్ల అందోళనలోపడి తల్లడిల్లుచున్నారు కనుక యిట్టి విషయం ప్రభుత్వదృష్టితో తెచ్చి పశువుల మేత కొనుగోలు కు ప్రభుత్వసహాయము చేయగలరని పేద రైతులను ఇట్టి దుర్భరపరిస్థితుల నుండి విముక్తి కలిగించుటకు ప్రభుత్వము తగు సమయస్ఫూర్తి చర్యలు తీసుకోగలరని ప్రార్థించుచున్నాము.

ఇట్లు
జి. జాగన్నగౌడు
కార్యదర్శి
యువజన సేవామండలి
బండమీదిపల్లి

పాకిస్తాన్‌కు బ్రిటన్ అప్పు

వడ్డీలేకుండా 41 లక్షల పౌండ్లు ఇచ్చుటకు నిర్ణయం

లండన్, జూన్ 24

వడ్డీలేకుండా 40 లక్షల పౌండ్లు ఋణాన్ని బ్రిటన్ పాకిస్తాన్‌కు ఇవ్వ నిశ్చయించినట్లు బ్రిటన్ ప్రభుత్వము పార్లమెంటులో ప్రకటించింది.

గత సంవత్సరంలో కూడా వడ్డీ లేకుండా 40 లక్షల పౌండ్లు ఋణాన్ని బ్రిటన్ ప్రభుత్వం పాకిస్తాన్‌కు ఇచ్చింది.

ఇవ్వబడ్డ ఋణాన్ని, ఉభయ ప్రభుత్వాలు అంగీకరించే ప్రాజెక్టు నిర్మాణానికి వినియోగిస్తారు.

ఋణాన్ని 25 సంవత్సరాల తరువాత చెల్లించవచ్చు. అవసరమయితే మరొక పదేండ్లగడువు అధికముగా ఇస్తారు.

ముప్పాతంలో పాఠశాలల ప్రవేశం ప్రారంభోత్సవం

పంచాయత్‌రాజ్ మంత్రిచే

నల్గొండ, జూన్ 24

నల్గొండజిల్లా ముప్పవరంలో జూన్ 20వ ప్రాథమిక పాఠశాలా భవనము ప్రారంభోత్సవ సందర్భంలో ప్రస్తుత అహారక్లిష్టపరిస్థితిని ఎదుర్కొనడానికి కుటుంబ నియంత్రణ అత్యవసరమని పంచాయత్‌రాజ్ మంత్రి డాక్టర్ శ్రీ లక్ష్మీనరసయ్య నొక్కిచెప్పారు.

ప్రజల్లో విజ్ఞానం పెరగాలంటే ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని డాక్టర్ శ్రీలక్ష్మీనరసయ్య గ్రామస్థులకు ఉద్బోధించారు.

ఈ సమావేశానికి నల్గొండ జిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు శ్రీ వి. పురుషోత్తమరెడ్డి అధ్యక్షతవహించారు

ఈ సందర్భములో పెద్దపూరులోని పరిస్థితులను వివరిస్తూ సాగునీటి సమస్యకు కొంత ధనాన్ని గ్రాంటు చేయవలసిందని మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్యను పెద్దపూరు పంచాయతి సమితి ప్రెసిడెంటు శ్రీ యస్. రాములు కోరారు.

ఈ సమావేశములో నల్గొండజిల్లా కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ దేజా గోపాలరెడ్డి, శ్రీ నరసింహారావు జిల్లా కాంగ్రెసుకమిటీ కార్యదర్శి శ్రీ సుధాకర్ రెడ్డి కూడా ప్రసంగించారు.

తర్వాత మిర్యాలగూడా గ్రామ పంచాయత్ సర్పంచ్ శ్రీ రాములు ఆహ్వానంపై మాట్లాడుతూ మిర్యాలగూడలో ప్రయివేటు కార్యక్రమము కార్యక్రమ గ్రామపంచాయతి తీసుకోవాలని మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య చెప్పారు.

హిందుస్తాన్ నౌకా నిర్మాణ సంస్థచే పదినౌకల నిర్మాణం

నౌకా రవాణాసంస్థచే అదనముగా 10 నౌకల పేకరణ

న్యూఢిల్లీ, జూన్ 24

భారత నౌకారవాణా సంస్థ ప్రస్తుతము ఉన్న 88 నౌకలుకాక చతుర్థ ప్రణాళిక కాలములో అదనముగా 70 నౌకలు కొనుగోలుచేస్తుంది. వీటిలో పబ్లిక్ రంగంలో నెలకొల్పబడుతున్న చమురు శుద్ధికర్మాగారాలకు ముడి చమురుసరఫరాకు ఉద్దేశించిన నౌకలు కూడా ఉన్నాయి భారతదేశములో అయితేనేమి, విదేశాలలోనైతేనేమి మొత్తము 19 నౌకలు నిర్మించవలసిందిగా ఈ సంస్థ ఆర్డర్లు పంపింది. వీటిలో పదినౌకలు విశాఖపట్నంలోని హిందుస్తాన్ నౌకా నిర్మాణసంస్థ నిర్మిస్తుంది. సరుకుల రవాణాకుద్దేశించిన మూడునౌకలు పోలెండులో నిర్మిస్తారు. మరో ఆరు నౌకలు యుగోస్లావియాలో నిర్మించబడతాయి.

హిందుస్తాన్ నౌకా నిర్మాణ సంస్థ 1988-89సంవత్సర ఈ పదినౌకల నిర్మాణము పూర్తి చేయగలదని ఆశించబడుతోంది.

హిందీ అభివృద్ధి

మూడవ ప్రణాళిక ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24

